# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
27 జులై 2024


## తెలంగాణ ప్రాంతీయం



### శాసనసభ వేదికగా

## చేసిన తప్పులు ఒప్పుకోండి

**కరీంనగర్, జులై 26(నినాదం న్యూస్ ):** కెటి రామారావు బృందం ప్రాజెక్టుల సందర్శన దొంగనే దొంగా దొంగా అని అరచినట్టుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసి నీటినిల్వకు ఆస్కారం లేకుండా చేసి ఏముఖం పెట్టుకొని ప్రాజెక్టులు సందర్శిస్తున్నారని అన్నారు.ఎల్ఎండి రిజర్వాయర్ సందర్శనలో అధికారులతో మాట్లాడితే నలభై అయిదు శాతం వర్షాపాతం తక్కువ నమోదైందని అన్నారని చెప్పిన, కెటి రామారావు ఎల్ఎండి ప్రాజెక్ట్ నిండలేదని దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అనడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.నేనే ఇంజనీరును అని ఎవరిమాట వినక మెడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగడానికి కారణమైన కేసిఆర్ ఆదేశిస్తే వచ్చామని చెప్పుకుంటున్న కెటి రామారావు సందర్శించిన అనుభవంతో వాస్తవాలు అసెంబ్లీ వేదికగా చెప్పి తప్పులను ఒప్పుకోవాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ ప్రతిపాదించినట్టు తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఉంటే తక్కువ వ్యయంతో నిర్మాణం అయి గ్రావిటీ ద్వారా నీళ్ళు వచ్చేవని గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల వేల-మిగతా 2లో

### కూలీలతో కలసి నాట్లు వేసిన

## ఎమ్మెల్యే "బిఎల్ఆర్"



**మిర్యాలగూడ జులై 26 (నినాదం న్యూస్) :** వ్యవసాయ పనులు చురుకుగా సాగుతుండగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) శుక్రవారం ఉదయం స్వయంగా వ్యవసాయ పనులను పరిశీలించడంతోపాటు తాను సైతం అంటూ.. మహిళ రైతు కూలీలతో కలిసి పొలాల్లో వరి నాట్లు వేశారు మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామం మాధవరెడ్డి రైతు పొలంలో తదితర గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి రైతు కూలీల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మరికొన్ని పొలాలలో ట్రాక్టర్ తో దమ్ము చేశారు.. రుణమాఫీ అయిందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కూలీలు మాట్లాడుతూ మాతో కలసి నాట్లు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది మాకు అందరికీ రుణ మాఫీ జరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతు శ్రేయస్సుఏ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడ బోయిన అర్జున్, పుట్టల కృపయా మాజీ సర్పంచ్ సతీష్, చంటి నాగరాజు రైతులు, రైతు కూలీలు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కాటారంలో ...

# పడకేసిన పారిశుద్ధ్యం !




- -సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం..!
- - పంచాయతీల్లో గాడి తప్పిన పాలన.
- - కంటికి కనిపించని స్పెషల్ ఆఫీసర్..!
- - జిపి కార్యదర్శి ఫోటోలకే పరిమితం..!
- - కాటారం కేంద్రంలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే...!

**కాటారం జూలై 26 నినాదం న్యూస్ :** కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకొన్నే అవసరం ఎంతైనా ఉంది. లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.అధికారులు తగు చర్యలు చేపట్టాలి. లేకుంటే ప్రజలకు సీజనల్ -మిగతా 2లో

## జ్యోతిహై స్కూల్‌లో కార్గిల్ విజయ్ దినోత్సవం




**జగిత్యాల,జూలై 26(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీలో కార్గిల్ విజయ్ దినోత్సవంను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు, పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు, కార్గిల్ యుద్ధం గురించి, సైనికుల గొప్పతనం వారు చేసిన త్యాగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 1999, మే 3న కార్గిల్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభమయిందని తెలిపారు. దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టుకుందని వెల్లడించారు.అంతటి చలిలో మంచు పర్వతాల్లో దాదాపు 60 రోజులపాటూ జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారన్నారు. 527 మంది భారత సైనికులు అమరులయ్యారని వివరించారు.చివరికి జూలై 26న భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి, భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించిందని అన్నారు. అందువల్ల ప్రతిఏటా జూలై 26 కార్గిల్ విజయ దినోత్సవం జరుపబడుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత దేశభక్తిని పెంపొందించే, సైనికుల గొప్పతనాన్ని వివరించే నినాదాలు చెప్పించారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 26 ( నినాదం న్యూస్):** ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే జులై 27 న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టుతామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శుక్రవారం వివిఎన్ భవన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర నష్టం ఏర్పడిందని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయల ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని గురుకుల పాఠశాలలలో విద్యార్థుల అనుమానాస్పద మరణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోతు వినోద్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణు, తన్వేష్ ,వినయ్ పాల్గొన్నారు.

## శాసనసభ వేదికగా
## చేసిన తప్పులు ఒప్పుకోండి

**మొదటి పేజీ తరువాయి....** కోట్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా నీటి నిల్వకు ఉపయోగ పడకుండా పోయిందని నరేందర్ రెడ్డి అన్నారు.గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టు నిండే పరిస్థితి ఉంది మేము సందర్శించడం వల్లనే నీళ్ళు వచ్చాయని చెప్పుకోవడానికి ఈ సందర్శన కార్యక్రమం పెట్టుకున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.బండెడు ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళ్లినట్టు కెటి రామారావు ప్రాజెక్టుల సందర్శన ఉందని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీలో తండ్రి కొడుకులు మాత్రమే మిగులుతారని ఎమ్మెల్యేలంతా ఇతర పార్టీలకు వెళ్ళడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.చిత్తశుద్ధితో పని చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు చూస్తూ ఊరుకోరని తరమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,అబ్దుల్ రహెమాన్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పొరండ్ల రమేష్,విద్యాసాగర్, మెతు కు కాంతయ్య,ఖమ్రొద్దీన్,మ్యాకల నర్సయ్య, దండి రవీందర్,కుర్ర పోచయ్య,దన్న సింగ్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,హసీనా, తిరుమల, మహాలక్ష్మి,కీర్తి కుమార్,షేహెన్షా,అష్రఫ్, పెద్దిగారి తిరుపతి, నెల్లి నరేష్,వద్దే వెంకట్ రెడ్డి,లయక్,జిలుకర రమేష్,మెరాజ్,కొట్టె ప్రభాకర్, అస్తపురం రమేష్,లింగమూర్తి, ఖలీల్, బషీర్,శిరీష్,అనిల్ కుమార్,ఉప్పరి అజయ్, శారద, మాసుం ఖాన్,రాజ్ కుమార్,సుధాకర్, సర్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని చాటుకునేందుకే ప్రాజెక్టుల బాట..
### -కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ
### ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, జులై 26(నినాదం న్యూస్ ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జన రంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మైండ్ బ్లాంక్ అయిందని కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. శుక్రవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన రంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడంతో బీఆర్ఎస్ నాయకులకు నూకలు చెల్లాయని పేర్కొన్నారు. ప్రజల్లో ఉనికిని చాటు కునేందుకే మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాజెక్టుల బాట పేరుతో కొత్తనాటకానికి తెర లేపారని మండిపడ్డారు. మీరు ఏ బాట పట్టినా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఎన్ని నాటకాలు వేసినా అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.తూతూ మంత్రంగా ప్రాజెక్టుల బాట పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. లేకపోతే ప్రజల్లో మరింత చులకన అవుతారని పేర్కొన్నారు.

**ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్**

బీఆర్ఎస్ నాయకులు తాము ఏదో ఉద్ధరించినట్లు ప్రగల్భాలు పలకడం సరైంది కాదని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అందరికంటే ముందు ప్రాజెక్టుల నిర్మాణం మీరే కనిపెట్టినట్టు బిల్డప్ ఇవ్వడం మానుకోవాలని సూచించారు. మొదట ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం



**మిర్యాలగూడ,జులై 26(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల విభజన హామీలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణకు రైల్వే కోచ్, ఫ్యాక్టరీ, యూనివర్సిటీ, ఏర్పాటు మూసీ నది ప్రక్షాళన ఒక ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను తుంగలో తొక్కేరన్నారు. ఏపీకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని విభజన హామీలు ఉన్నప్పటికీ 15 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. సీటును, ప్రభుత్వాన్ని కాపాడడం కోసమే బిజెపి ప్రభుత్వ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సరైన కాదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి ఆదాయం అందిస్తుందని అలాంటప్పుడు అన్ని రాష్ట్రాలను సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రం పై ఉంటుందని చెప్పారు. మోడీ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు చేశారని దేశాభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు ప్రధానంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం అవసరమైన నిధులు కేటాయించకపోవడం పట్ల వివక్షత అర్థమవుతుందన్నారు. ఎస్ ఎల్ బి సి టెన్నల్ పనులు, డిండి ఎత్తిపోతల పథకం, మూసీ నది ప్రక్షాళన వంటి పథకాలకు నిధులు కోత విధించాలని ధ్వజమెత్తారు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రాజెక్టు పనుల పట్ల వివక్ష చూపుతోందని విమర్శించారు. ఎస్ఎల్బిసి టెన్నల్ పనులు ఐదు సంవత్సరాలు పూర్తి కావాల్సినప్పటికీ 18 సంవత్సరాలు గడుపుతున్న పూర్తి కాలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3.40 ఎకరాలకు సాగునీరు అందుతుందని మునుగోడు దేవరకొండ సాగర్ నియోజవర్గాలు సస్యశ్యామలమవుతాయన్నారు. పాలమూరు రంగారెడ్డి డిండి ఎత్తిపోతే పథకాలు పూర్తి అయితే సాగు తాగునీరు కష్టాలు తీరుతాయి అన్నారు పెండింగ్లో ఉన్న ఐదు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కాల్వ సిల్ట్ తీయాలని, కాలువలను మరమ్మతులు చేయాలని, షటర్స్ బిగించాలని, సాగర్ కింద ఉన్న లిస్టులను ప్రభుత్వం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, ఎండి అంజాద్,పగిడోజు రామ్మూర్తి, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు, యేసు, తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో పడకేసిన పారిశుద్ధ్యం



**మొదటి పేజీ తరువాయి....** వ్యాధుల విజృంభించే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో ఇండ్ల మధ్య నీటి గుంటలు అందులో పందుల జలవిహారం చేయడం తో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పరిసరాల అపరిశుభ్రత ఉండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులు వేగం గా విస్తరించే అవకాశం ఉంది. కలుషిత నీటి వల్ల ఉయేరియా,అతిసారం వంటి వ్యాధులు విస్తృతంగా వస్తాయి. డ్రైనేజీలో దోమల స్ప్రేలుక్లోరినేషన్ చర్యలు చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదు ప్రత్యేక అధికారి పాలనలో పారిశుద్ధ్య పడకేసింది. దోమ కాటు కారణంగా మలేరియా, డేంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం లేక పోలేదు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ముందస్తు ప్రణాళిక రచించినప్పటికీ వ్యక్తిగతం గా ఎవరికి వారు కొన్ని నియమాలు తప్పక పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన డ్రైనేజీలు లేకపోవడం మురికి నీరు రోడ్లపైనే కారణంతో దోమలు ఎక్కువై వర్షాకాలంలో దోమకాటుతో వచ్చే వ్యాధుల్లో మలేరియా ప్రధానమైంది. దోమ కుట్టిన 10 నుంచి 14 రోజులలోపు ఆ లక్షణాలు బయట పడతాయి. రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు, చలి ఎక్కువగా ఉంటుంది. చెమటలు పట్టడం, కొన్నిసార్లు వాంతులు కూడా వచ్చే అవకాశం ఉంది.జ్వరం వచ్చిన తొలి రోజునే మలేరియాను నిర్ధారించ వచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు ఈ వ్యాధికి సకాలంలో చికిత్స పొందకపోతే కాలేయం, కిడ్నీ, గుండె, రక్తనాళాలపై ప్రభానం చుపి రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. అలాగే డెంగీ.. దోమ కుట్టిన వారం తర్వాత ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం వస్తుంది. కాళ్ళు కదిలించలేని పరిస్థితి ఎదురవు తుంది. ఎముకలు కండరాల్లో భరించలేని నొప్పి వస్తుంది. కొందరి శరీరంపై పొక్కులు, దుద్దుళ్ళు వంటివి వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మల విసర్జన కనిపిస్తాయి. ఈ వ్యాధికారక వైరస్ రక్తంతో ఉత్పత్తి అవుతున్న ప్లేట్లెట్స్ తినేస్తుంది. ఫలితంగా రక్తంలో ప్లేట్లెట్ సంఖ్య గణనీయంగా తగ్గి అంతర్గత రక్తస్రాం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు లోతట్టు ప్రాంతాలలో పేరుకుపోతున్నమురికి నీరు... ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల విజృంభించే ప్రమాదం ఉందని వైద్యులుచెబుతున్నారు.

**డయేరియా..**

కలుషిత నీరు, ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా సోకుతుంది. వ్యాధి సోకిన వారికి నీళ్ళవిరోచనాలు అవుతాయి. రోజుకు నాలుగు నుంచి ఐదుసార్లు విరోచనలు అయితే దయేరియాగా గుర్తించారు. అయితే రోగికి రోజులో పది నుంచి 20 సార్లు నీళ్ళు విరోచనాలు అవుతాయి. వాంతులు కూడా ఎక్కువగా ఉంటాయి కలుషితం వల్ల ఈ వ్యాధి సంభవి స్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరూ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుంది.వీటిపై ఉండే దోమల ద్వారా ఈ వ్యాధి వ్యాపి స్తుంది. అందుకే ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి నీటి నిలువ ఉంచవలసి వస్తే వాటిపై ఖచ్చితంగా మూతలు ఏర్పాటు చేయాలి,నిర్లక్ష్యం చేయకూడదు.

**చికున్ గున్యా...**

డెంగీ కారక దోమకాటుతోనే చికున్ గున్యా వ్యాధి సోకు తుంది.గున్యా వైరస్ భారీన పడిన వారిని కుట్టిన దోను మరొకరికి కుట్టడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ రక మైన జ్వరం వచ్చిన వారికి ఒంటి నొప్పులు, తీవ్రమైన కీళ్ళ నొప్పులు ఉండి కాళు ్ళ చేతుల్లో వాపులు కనిపిస్తాయి.మూడు నుంచి ఆరు నెలల పాటు ఈ నొప్పులు వస్తాయి

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.**

డయేరియా సోకినా రోగికి కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగించాలి. కొబ్బరినీళ్ళు, మజ్జిగ, కొన్ని రకాల శీతల పానీయాలు ఇవ్వాలి. లీటర్ నీటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కలిసి మూడు నుంచి నాలుగు గంటలకు ఒకసారి తాగించాలిని వైద్యుల సలహా,ఈ సీజన్లో సాధ్యమైనంత వరకు బయట ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. ఆదిశగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పరిసరాలను ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అధికార యంత్రాంగం కూడా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మైనర్‌లకు డ్రైవింగ్ చాలా ప్రమాదకరం



**మహేశ్వరం, జులై (నినాదం న్యూస్):** వాహనాల రాకపోకలు సాగించే మార్గాలలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, మైనర్ డ్రైవింగ్ చాలా ప్రమాదకరమని, జాగ్రత్త భద్రతతో కూడిన ప్రయాణాలే సురక్షితమని బేగంపేట టిటిఐ ఏసిపి జి శంకర్ రాజు సూచించారు. నియోజకవర్గం పరిధిలోని సిబ్బంధి అద్వర్యంలో సాకేత జూనియర్ కలశాలలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు ( మైనర్లు ) వాహనాలు నడపరాదని ఆది చట్టరీత్య నేరమని తెలిపినారు. అలా వాహనాలు నడిపినచో వాహన యజమానికి 25,000, వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. దీనితో పాటు, వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఒక సంవత్సరం పాటు రద్దు చేయబడుతుంది మరియు వారికి పై చదువులకు పాస్పోర్ట్ మరియు వీసా జారికదని చెప్పినారు. ఈ సంవత్సరం 690 మంది మైనర్లకు వారి తల్లితండ్రుల సమక్షంలో టీటీఐ బేగంపేటలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది అని చెప్పారు. ముఖ్యంగా యువత సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ పోవడం వల్ల ఆక్సిడెంట్ జరుగుతున్నాయి. దానివల్ల వారి అమూల్యమైన ప్రాణములు పోగొట్టుకోని, వారి యొక్క కుటుంబాలలో విషాద ఛాయలు నెల కొంటున్నాయి అని చెప్పారు. వాహనాలు అతి వేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలి మరియు మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి అన్నారు. చాల మంది యువత మథుపదార్థాలకు, మద్యానికి అలవాటపడి వారి అమూల్యమైన బవిష్యతును కోల్పోతున్నారు అని చెప్పడం జరిగింది. కలశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయరాదని అవి చట్ట రీత్యా నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమములో 150 మందీ విద్యార్థులు మరియు సిబ్బంధి పాల్గొనడం జరిగింది. ఏసిపి జి శంకర్ రాజు, కళాశాల సిబ్బందికి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగహన కల్పించారు. హైదరాబాద్ సిబ్బంది కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఐరన్ సుబ్రద గణేష్ భాస్కర్ గౌడ్ ప్రభాకర్ పద్మజ సహకారంతో సిబ్బందితో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ వయసు నుంచే పట్టుదల, కృషి, ఆత్మ విశ్వాసం అలవర్చుకోవాలి అన్నారు. చిన్న చిన్న సమస్యలకు కూడా బయపడకుండా ధైర్యంగా ఎదురుకోవాలని అన్నారు మరియు వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏసీపీ జి.శంకర్ రాజు కు అభినందించారు. ఈ కార్యక్రమములో సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తత్తులు పాల్గొన్నారు

# ఎస్ఎన్‌డిపి నాలానిర్మాణ పనులు పరిశీలించిన మేయర్





**కుత్బుల్లాపూర్, జులై 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ ఎన్ డి పి. పథకంలో చేపట్టిన నిర్మాణ పనులను, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థలను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి ఎల్లపుడూ కృషి చేస్తున్నామని,వర్షా కాలం దృష్ట్యా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. సుమారు 90 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్ ఎన్ డి పి నాల నిర్మాణ పనులు 95 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఒకప్పుడు వర్షం పడితే పరిస్థితులు ఎలా ఉండేవో,ప్రస్తుతం ఎస్ ఎన్ డి పి నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఆ పరిస్థితులు లేవని,వర్షపు నీరు ఎక్కడా నిలువ ఉండకుండా నాలా వ్యవస్థ ద్వారా నీళ్ళు వెళుతున్నాయని పేర్కొన్నారు.మిగిలిన పనులు అతి త్వరలో పూర్తి కానున్నాయని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజ్ , రోడ్ ప్యాచ్ వర్క్స్,వర్షపు నీటి తొలగింపు వంటి సమస్యలపై దృష్టి పెట్టామని,ఎప్పటికప్పుడు అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె వివరించా రు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్లు ఆగం పాండు ముది రాజ్, సురేష్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ, తలారి సాయి ముదిరాజ్, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## 28, 29వ తేదీలలో జరిగే బోనాలకు హాజరుకావాలని

### మాజీ ఎమ్మెల్యే మైనం పల్లికి ఆహ్వానం



**మల్కాజిగిరి, జులై 26 (నినాదం న్యూస్):** మల్కాజిగిరిలో జూన్ 28,29 తేదీలలో జరిగే బోనాలకు రావాలని మల్కాజిగిరి, నేరేడ్ మెట్ లోని దేవాలయ నిర్వహకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బి బ్లాక్ వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, బికే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, సాయినాథ్ గౌడ్, కొండగౌడ్, రఘూవన్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కన్నా, సిరిగిరి రాజు, సయ్యద్ మబ్బు, ఫారుక్, పిట్ల నాగరాజు, రాంచందర్, శంకర్, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ డెలివరి నిర్దేశించిన సమయం పూర్తి చేయాలి



**వికారాబాద్ జిల్లా ప్రతి నిధి జులై 26 నినాదం న్యూస్:** శుక్రవారం వికా రాబాద్ మండలం పరిధి లోని వెంకట రమణ రైస్ మిల్లు ను సందర్శించిన అదన పు కలెక్టర్ లింగ్యా నాయక్ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ (ఖరీఫ్) 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సి.ఐ) మిగిలిన వాటిని రోజువారీగా, వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు నెల 15వ తారీకు లోపల మిల్లర్ లు డెలివరీ చేయాలని ఆదేశించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరపరాల మేనేజర్ డిఎం (సి.ఎస్) మరియు డిటి (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ మొదలుపెట్టని రైస్ మిల్లర్లకు సీఎంఆర్ మొదలుపెట్టి త్వరగా ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సుగుణ బాయి తదితరులు ఉన్నారు.

## మెరుగైన విద్యకు అరకొర నిధులు కేటాయిస్తే ఎలా సాధ్యం

### -యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రకాంత్



**కుత్బుల్లాపూర్, జులై 26 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ కంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ లో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ కేటాయింపుతో మెరుగైన విద్యాభివృద్ధి ఎలా సాధ్యమని యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రకాంత్ పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన నిధులు విద్యారంగ అభివృద్ధి ఎలా అవుతుందో ప్రభుత్వం చెప్పాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (%ఖూఖీ×%) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు అవలంబించిన విధంగా ప్రభుత్వ విద్యాభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తుందని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడంతో ఏ రకంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు ప్రభుత్వ విద్యాభివృద్ధికి కేటాయించాలని కమిషన్ చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం పథకం ప్రకారం అరకొర శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటు అన్నారు. మన ఊరు మనబడి పథకంతో పాఠశాలలను అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ విద్యాభివృద్ధికి కేటాయించిన నిధులు ఏ విధంగా సరిపోతుందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి, స్కిల్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యను ఎలా పరిష్కరిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు లేకుండా విద్యారంగం అభివృద్ధి అనడం అవివేకమని అన్నారు. గత బడ్జెట్లో 21,389 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 21,292 కోట్లు కేటాయించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగానికి 30% నిధులు కేటాయించే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి తీరని అన్యాయం చేసిందని ప్రభుత్వ విధానాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

## వడ్డెర ఎంబీసీ రిజర్వేషన్ పునరుద్ధరణ చెయ్యాలి, వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి



**మహేశ్వరం, జులై 26 (నినాదం న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన తరగతి కులాలలో జాబితాలో నాడు వడ్డెర కులాన్ని తొలగించడం నాటి ప్రభుత్వం వడ్డెరసమాజిక వర్గానికి చేసిన అత్యంత అన్యాయం, కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర ఎంబీసీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి అని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ , ఉపాధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్ వడ్డేరాజ్ , డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత, కెసిఆర్ వేసిన పన్నగానికి వడ్డెర జాతి 10 సంవత్సరాలపాటు ఎదుగుదల లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి, లెక్కలేని ఆకలి చావులు, చిన్న చితక కాంట్రాక్టర్ లు బిల్లులు లేక బలవంతపు మరణాలు, ప్రభుత్వాఆర్థిక సహాయం అందక పట్నం వలస వొచ్చి కూలీ నాలి చేసుకొని బ్రతుకుతున్న వడ్డెర్ల మీద ఇతర అగ్ర కులస్తుల దాడి, అడిగే వారు లేకపోవడంతొ , వడ్డెర ఆడపిల్లలకు, మహిళలకు కరువైన రక్షణ, వెలుగులోకి రనిపరిస్తి నెలకొంది. భద్రత లెని వడ్డెర బతుకులకు ఇదివరకు ఉన్న అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చడం వల్ల ఎంతో కొంత రక్షణ భద్రత లభించే అవకాశం, అందుకనే వడ్డెర సమాజిక వర్గానికి దూరమైన ఎంబీసీ రిజర్వేషన్ , నూ తిరిగి దగ్గర చెయ్యాలి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ , మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి గారిని , ఎంబిసిబి కార్పోరేషన్ చైర్మన్ గారినీ కోరుతూ వారికి, వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి ఉత్తరాలు పంపడం జరుగుతుంది, కలిసే అవకాశం ఇస్తే ఇ విషయం పై మరింత సమాచారాన్ని అందించెన్దుకు సిద్ధంగా ఉన్నాం అని ,గుంజి సంతోష్ కుమార్ వడ్డే రాజ్ అన్నారు.

# కార్గిల్ దివస్ దేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక



**మల్కాజిగిరి, జులై 26(నినాదం న్యూస్):**
కార్గిల్ దివస్ భారత దేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక అని సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శుక్రవారం నాగారం లోని సెరినిటి మోడల్ హైస్కూల్ లో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న దమ్మాయిగూడకు చెందిన మాడిశెట్టి శ్రీనివాస్ బాబును సెరినిటి మోడల్ హై స్కూల్ కర స్పాం డెంట్ నోముల జంగిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్గిల్ పోరాటంలో అత్యున్నత త్యాగం చేసిన ధైర్యవంతులైన సైనికులకు నివాళు లర్పించారు. అనంతరం జంగిరెడ్డి మాట్లాడుతూ పాకిస్థాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధించిందన్నారు. ఈ పోరాటంలో పాల్గొన్న మాడిశెట్టి శ్రీనివాస్ బాబు మన ప్రాంతంలో ఉండడం మన అదృష్టమని అన్నారు. దేశ రక్షణ, సమగ్రత, సమైక్యత కోసం సైనికులు చేస్తున్న కృషిని అభినందించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు మెరుగు సునీత మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో భరతమాతను రక్షించే క్రమంలో ప్రాణత్యాగం చేసిన సైనికులకు నివాళులర్పించారు. యుద్ధంలో వారు చేసిన ప్రాణ త్యాగాలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఆ పరాక్రమం నుంచి దేశ ప్రజలు స్ఫూర్తి పొందుతూనే ఉంటారని ఆమె అన్నారు. మాజీ పారా మిలిటరీ జవాన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్ మాట్లాడుతూ దేశానికి సైనికులు వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వారి రక్షణలోనే భారత ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని అన్నారు. ఎన్నో క్లిష్ట సమయాల్లో దేశ పౌరులందరూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం ఐక్యత పాటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పారా మిలిటరీ జవానుల సంఘం నాయకులు నర్సింహ్మారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మెరుగు చంద్రమోహన్, దూసరి రవీందర్ గౌడ్, చాప రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పని చేసే మహిళలను రాష్ట్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలి




**మల్కాజిగిరి, జులై 26(నినాదం న్యూస్):**
ఇంటిపని వారలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని సీఐటీయూ ఓల్డ్ మల్కాజిగిరి మహంకాళి టెంపుల్ ప్రాంతంలో ఇళ్లలో పని చేసే మహిళలు 60 మంది సీఐటీయూ యూనియన్ లో చేరడం జరిగిందని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పని చేసే మహిళలు తీవ్రమైన వివక్ష కు గురైతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీరందరినీ కార్మికులగా గుర్తించి, కార్మిక, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.ఓల్డ్ మల్కాజిగిరి డివిజన్ డొమెస్టిక్ వర్కర్స్ సీఐటీయూ (అనుబంధ) యూనియన్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలుగా ఎర్రోళ్ల సుమిత్ర, అధ్యక్షురాలుగా కె.మీనా, ఉపాధ్యక్షులుగా కె. పద్మ, ఇక్రా బేగం, బి.సునీత, ప్రధాన కార్యదర్శిగా యోగిత. సహాయ కార్యదర్శులు గా జి. లక్ష్మి , బి. సురేఖ, కె. స్వప్న, ఆర్గనైజషన్ గా మహేశ్వరీ, జి.అనిత, వై. వెంకటలక్ష్మి,. కమిటీ మెంబెర్స్ గా యస్.రాములమ్మ, జి. గురువమ్మ, సరోజ, బి.అంజమ్మ. జి. సావిత్రమ్మ, జి.స్వాతి, కె. అరుణ, ఎన్.రేణుక, పి. రాజేశ్వరి,జి. నవనీత, పి. లలిత, రేఖ, సత్య, కా%శీ%షాల్య తదితరులు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులుఎర్రోళ్ల సుమిత్ర, సాయి, సరోజ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభంపై మాట తప్పని సీఎం రేవంత్ రెడ్డి





## జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్, జులై 26 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెరిపిస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారం ముందు వందలాది మంది రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో రాష్ట్ర రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ రంగంలో చక్కెర ఫ్యాక్టరీలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు . పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించలేకపోయిందని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. మాట తప్పకుండా మడమతిప్పని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని రైతులు నిరుద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని మాట తప్పని రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పూదరి నర్సాగౌడ్, కడకుంట్ల సాయి, నల్ల బాపురెడ్డి, సిరిపురం సత్తయ్య, కొత్తపల్లి రాజేందర్, చింతామణి చిన్నారెడ్డి, వెంకట్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, అంతడుపుల నరసయ్య, బుస రాజేశ్వర్ , కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# మేయర్ దంపతులకు గురుపౌర్ణమి ప్రసాదం అందజేసిన రాజీవ్ గృహకల్ప వాసులు



**కుత్బుల్లాపూర్, జిల్లా 26 (నినాదం న్యూస్):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డిని రాజీవ్ గృహకల్ప సీనియర్ నాయకులు భిక్షపతి, ముత్యాలు ముదిరాజ్, దశరథ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షిరిడి శ్రీ సాయి బాబా వారి దివ్య ప్రసాదాన్ని మేయర్ దంపతులకు అందించారు ఈనెల 28న బోనాల పండగ సందర్భంగా వారి ఆద్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు మేయర్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు



**మహేశ్వరం, జులై 26 (నినాదం న్యూస్):**
అమ్మవారి బోనాలు ఉత్సవాలను పురస్కరించుకుని చంద్రయన్న గుట్ట అమ్మవారి తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. పలంగతోడ్ కిషన్ పోతరాజు,పలంగతోడ్ గురు చరణ్ పోతరాజు, యు భక్తులు నాయకులు పెద్దలు అభిమానులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి తొట్టల ఊరేగింపు ప్రారంభించారు. డప్పుల చప్పుళ్ళు, పోతరాజుల నృత్యాల మధ్య తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా అతిధులను తొట్టెల నాయకులకు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు భక్తులు అభిమానులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేష్ నాయక్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జులై 26 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం ఎం సి ఆర్ కాలనీ పరిధిలోని నాయకులు నరేష్ నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ నాయకులు రాములు నాయక్, నర్సింగ్ నాయక్, రాజేష్ నాయక్, ఆకాష్, రామన్న, అరుణ, సురేష్ కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువ తో ఘనంగా సత్కరించారు. ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించారు. అనంతరం పూలు మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత గుట్కాలు పట్టివేత...

**కోదాడ,జూలై 26 (నినాదం న్యూస్):** నిషేధిత గుట్కాలను కోదాడ రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. స్థానిక ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రామాపురం క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు చేస్తున్న క్రమంలో.. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన మానవునికి హాని కలిగించే విషతుల్య పదార్థాలైనా గుట్కా ,అంబర్, టొబాకో ప్యాకెట్లను ఎలాంటి అనుమతి లేకుండా నందుల రాజా తన ఆటోలో తరలిస్తుండగా పట్టుకుని, ఆటోని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. అతని వద్ద నుండి ఎనిమిది వేల రూపాయల విలువ గల గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. జగిని వెంకటేశ్వర్లు సైతం తన ఆటోలో గుట్కాలు తరలిస్తుండగా పట్టుకుని ఆటోని స్వాధీనం పరుచుకుని కేసు నమోదు చేసినట్లుగా 2000 రూపాయల విలువగల గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు.

# అనారోగ్యంతో వంశీ మృతి..

**– భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగించిన వంశీ**
**– అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తి**



**కోదాడ,జూలై 26 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగించే తుములూరు వంశీ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణంలోని రహదారిపై వెళ్లే వాహనదారులను, పాదాచారులను,రాజకీయ ప్రముఖులను సైతం ప్రతి ఒక్కరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించే వ్యక్తి వంశీ పట్టణంలోని చాలామందికి సుపరిచితులు. వంశీ చదువుకున్న విద్యావంతుడు కానీ కుటుంబ, వ్యక్తిగత , అనారోగ్య కారణాలవల్ల భిక్షాటన చేయవలసి వచ్చిందని పలుమార్లు చెబుతుండేవాడు. చివరికి ఆయన మృతిచెందినప్పటికీ ఎవరో పట్టించుకోకపోవడంతో... స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## ఏబివిపి రాష్ట్ర నాయకులు అజయ్



**సుల్తానాబాద్, జూలై 26 (నినాదం న్యూస్):** విద్యార్థుల,నిరుద్యోగుల ఆత్మ బలిదానాలపు నాదులపై ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిం దని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర నాయకులు కోడి అజయ్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేషపెట్టిన రాష్ట్ర బడ్జెటుపై అజయ్ స్పందిస్తూ,నాణ్యమైన విద్య అందిం చడం దేవు డెరుగని,కనీస విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్య క్తం చేశారు.గత ప్రభుత్వం మాదిరి గానే విద్యార్థు ల,నిరుద్యోగుల ఆశలు,ఆశయాలపైన కాంగ్రెస్ ప్రభుత్వం నీళు ్లచల్లిందని మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తం గా ఫీజు రీఎంబర్సుమెంటు, ఉపకార వే తనాలు రూ.7వేల కోట్లకుపైగా పెండింగులో ఉ న్నాయని, సకాలంలో ఫీజులు రాక ఉన్నత విద్య కు అనేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయని పే ర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడునెల లు కావస్తు న్నా, యూనివర్సిటీలకు వైస్ చాన్సు లర్లను నియమించలేని దుర్భాగ్యమైన పరిస్థితి లో ఉందని ఎద్దేవా చేశారు.వెంటనే యూనివర్సి టీలకువిసిల నియామకం చేపట్టాలని,నాణ్యమై న విద్యను అందించేలా బడ్జెటుని పునరాలో చించి,విద్యారంగానికి అధిక నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలకు పక్కా భవనాలు ని ర్మించి,మౌలిక సదుపాయాలు కల్పించాలని అ జయ్ అల్టిమేటం జారీ చేశారు.లేనిపక్షంలో అ సెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## దళితుల సంక్షేమాన్ని కోరుకునే

# ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్




**చౌటుప్పల్ జులై 26(నినాదం న్యూస్)** దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దళితుల సంక్షేమానికి 33,124 కోట్లు కేటాయించిన సందర్భంగా చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి అని దళితుల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బక్క శ్రీనాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజక వర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, ఇప్ప వెంకటేష్, తగరం నాగరాజు, దొనకొండ కృష్ణ, చెరుకు లింగస్వామి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోయ నవీన్ ,దాసరి గణేష్,దొనకొండ జనార్ధన్, ఊదరి రవి, ఊదరి మహేష్, చెక్క పరమేష్, గోపి,బోయ నవీన్,ఎర్ర శ్రీధర్, మధన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



**కోదాడ,జూలై 26 (నినాదం న్యూస్):**వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండ ల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కాలతిరిపి నాగరాజు (35) గ్రామంలోని ఓ వ్యవసాయ భూమిలో ఉన్న బావిలో మోటారు రిపేరు పని నిమిత్తం వెళ్లాడు. బావిలోకి దిగి మోటార్ ను పైకి తీసేందుకు ప్రయత్ని స్తున్న క్రమంలో బావిలో ఉన్న నాచుకు చిక్కుకొని ఊపిరాడక చనిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు భావి వద్దకు వచ్చి మృతదేహాన్ని తీయడానికి ప్రయత్నించారు. కానీ ఎంతకూ రాకపోవడంతో ఫైర్ పోలీస్ సిబ్బంది చేరుకుని మృతదేహాన్ని హుక్కు కు దొరకడంతో బయటకు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్వర్ణ భారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు..

**– పేద ఆర్య వైశ్యుడు వంశీకృష్ణ మృతదేహానికి అంత్యక్రియలు**
**– వంశీకృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన పలువురు పట్టణ ప్రముఖులు**



**కోదాడ, జూలై 26 (నినాదం న్యూస్):**కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తూములూరి. వంశీకృష్ణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బస్టాండ్ ఏరియాలో కాలం గడు పుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు.అంత్యక్రియలు నిర్వహిం చేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదం శెట్టి. శ్రీనివా సరావు, ట్రస్ట్ సభ్యులు, వంశీకృష్ణ దూరపు బంధువులు, మిత్రులు, స్థానిక బిజెపి నాయకుల సహకారంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైకుంఠ రథంపై తీసుకెళ్లి బాలాజీ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉన్నతమైన చదువులు చదివిన వంశీకృష్ణ ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో ఎందరో పేదలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందించి నిస్వార్థంగా సేవ చేశారని వారు చేసిన సేవలను పలువురు స్మరించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి. శ్రీనివాసరావు, కోశాధికారి. ఇరుకుళ్ల. చెన్నకేశ వరావు, జాయింట్ సెక్రటరీ యాద. సుధాకర్,బిజెపి సీనియర్ నాయకులు కనగాల. వెంకటరామయ్య,నూనె. సులోచన, కనగాల. నారాయణ, అక్కిరాజు. యశ్వంత్, వంగవీటి. శ్రీనివాసరావు, రాయపూడి. వెంకటనారా యణ, బంధువులు రేపాల.నాగేందర్, తూములూరి.గోపి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార్మికులనువిస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## జిల్లా డైరెక్టర్ పోతర వేని క్రాంతి



**మంథని టౌన్ జూలై 26 (నినాదం న్యూస్)** గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో మత్స్య పారిశ్రామికసహకార సంఘానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అని మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ పోతర వేని క్రాంతి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం ఏర్పాటు లో మత్స్య కార్మికులు తమ వంతు సహకారం అందించిన విషయం మరువరాదని ఈ శాఖలోముదిరా జులు,బెస్త,ఎస్సీ, ఎస్టీ మొదలయిన బలహీనవర్గాలకు చెందిన కులాలు ఉన్నందునప్రభుత్వం లోమత్స్యశాఖఅతికీలకమయినా కూడా మామత్స్యశాఖ కు నిధులు కేటాయించక పోవడం శోచనీయం అని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేఅనివిమర్శించాడు.అంతేకాకుండా నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అయిన ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ ఊసే లేదనిగత ప్రభుత్వం మత్స్య శాఖకునిధులు కేటాయించడమే కాకుండా కార్మికుల జీవనోపాధికి అనేక ప్రజా పథకాలను వెహికిల్స్, %ఇశ్రీ%బైక్స్ ,పడవలు, వలలు, ఐస్ ఫ్యాక్టరీ కోల్డ్ స్టోరేజ్ బాక్సులు రక్షణ వలయాలు ప్రవేశపెట్టారని కొత్తప్రభుత్వంలో మత్స్యకార్మికులు ఎన్నో ఆశలతో బడ్జెట్ లో నిధులు కేటాయించి కొత్త పథకాలు ప్రవేశపెడుతారని కలలు కన్న కార్మికుల ఆశల్లో నీళ్ళు చల్లుతూ నిరాశపరచడమే కాకుండా ప్రతి సంవత్సరం జరిగే చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కూడా ఇప్పటి వరకు చేయక పోవడంతో ఈ ప్రభుత్వం మత్స్యకార్మికులను చిన్న చూపు చూస్తుంది అనడానికి ఇదే పెద్ద నిదర్శనం అనిఅన్నారు.సరైన సమయంలోచేపపిల్లలపంపిణీచే యకపోతే రాష్ట్రంలోని మత్స్యకార్మికుల కుటుంబాలన్ని దిక్కుతోచక రోడ్డునపడేప్రమాదంఉన్నందున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు వెంటనే మత్స్య కార్మికుల కుటుంబాలను దృష్టి లో పెట్టుకొని మత్స్యశాఖ కు నిధులు కేటాయించే విధంగా చొరవ చూపి రాష్ట్రం లోని మత్స్య కార్మికులను ఆదుకొవాలని కోరారు.

## కార్మికుల సంక్షేమం లేని విస్మరించిన బడ్జెట్

### భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్



**కోదాడ,జూలై 26 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-2025 బడ్జెట్ లో కార్మికుల గురించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం అన్యాయం అని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... కేటాయింపులు పేపర్ వరకు పరిమితం కాకుండా ఖర్చు చేయాలనీ రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు కార్మిక వర్గానికి ఏ మాత్రం ప్రయోజనం కలిగించే అవకాశం లేదన్నారు... కార్మిక సంక్షేమం మరచి పొయ్యారన్నారు... బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర లో ఉన్న హమాలీ కార్మికులకు సంక్షేమ అభివృద్ధి ఊసే ఎత్తక పోవడం అన్యాయం అన్నారు...వైద్య రంగంలో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు విషయాన్ని బడ్జెట్ లో చూపక పోవడం పేద వర్గాల కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు..జిల్లాకొక ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని , గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి నేరుగా వారి అకౌంట్ లోకి వెయ్యాలన్నారు.. అసంఘిటిత రంగ కార్మికులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు..

## ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం



**నూతనకల్ జూలై 26నినాదం న్యూస్:** ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండల పరిధిలోని సోమ్లతండా ఆవాసం తేజతండాలో గురువారం రాత్రి జరిగింది బాధితురాలు గుగులోతు మంజుల తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వారు నివసిస్తున్న పూరి గుడిసె అంటుకున్నాయన్నారు. ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లో మంటలు ఇంటిని మొత్తం వ్యాపించడంలో ఇంట్లో వస్తువులన్నీ పూర్తిగా దగ్ధం అయ్యాయని కన్నీటి పర్వతం అయ్యారు. ప్రభుత్వం నుండి ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

## విద్య రంగానికి 30 శాతం నిధులను కేటాయించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26 ( నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే నిరుద్యోగం విద్యా అంశాలను గాలికి వదిలేసారని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. విద్యా రంగం పట్ల విధి విధానాలను ప్రకటించకపోతే ఈ నెల 31న వేలాదిమంది విద్యార్థి యువకులతో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, గొర్రెపాటి రమేష్, బండి రవి, లింగయ్య, ప్రవీణ్, ఉపేందర్, వినోద్, రాజు ,మధు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ష కాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు




**పలిమేల జులై 26, నినాదం :** తరుణ వ్యాధులు సమీపిస్తున్న సమయంలో మలేరియా డెంగ్యూ జ్వరాలు ముందస్తు నియంత్రణ చర్యలలో భాగంగా డ్రైడే కార్యక్రమాలు మరియు వైద్య శిబిరాలు నిర్వహణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి పరిధిలోని మహదేవ్పూర్ మరియు పలిమల మండలంలోని గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి వైద్య సిబ్బంది వైద్యాధికారి క్షేత్రస్థాయి సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఈరోజు మహాదేవపూర్ మండల పరిధిలోని సూరారం మరియు అంబటిపల్లి ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో డ్రై డే కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. మరియు పలిమెల మండల పరిధిలోని పలిమల గ్రామంలోవైద్య శిబిరం నిర్వహించారు దోమల నియంత్రణ చర్యలు డ్రై కార్యక్రమాలు చేపట్టారు.ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి ఇంటిలోపట పాత సామాన్లు ఏవి లేకుండా చూసుకోవాలి పాత టైర్లు కొబ్బరి బొండాలు లేకుండా చూసుకోవాలి కూలర్లో నీటి నిల్వ ఉన్నట్లయితే ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకొని శుభ్రమైన నీటిని వాడాలి. దోమలు ఈగలు వాలిన పదార్థాలు తినరాదు వర్షాకాలంలో ఎప్పటికీ అప్పుడు వండినటువంటి వేడి పదార్థాలనే ఆహారంగా తీసుకోవాలి అలాగే గ్రామంలో పర్యటిస్తూ ప్రతి ఇంటింటికి తిరిగి డ్రై డే కూడా నిర్వహించారు అలాగే ఇంటింటికి తిరిగి జ్వర ల సర్వే కూడా చేశారు ప్రజలకు దోమలు కుట్టకుండా కుండా చూసుకోవాలి దోమలు పుట్టకుండా కూడా చూసుకోవాలి అలాగే దోమలు కుట్టకుండా పిల్లలు పెద్దలు కాళ్ల చేతులకు ఫుల్ షర్ట్స్ ఫుల్ పాయింట్స్ వేసుకోవాలి ఇంట్లో దోమలు ఉండకుండా మస్కిటో కాల్స్ వాడాలి.

## రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారము ఉచితంగా పంపిణీ




**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 26 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 12 వ డివిజన్ దేశాయిపేటలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు శుక్రవారం ఉదయం 11 గంటలకు దేశాయిపేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 30 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారము ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ప్రతి స్త్రీకి కేజీ ఖర్జూర, ఆపిల్, దానిమ్మ పళ్ళు, హార్లిక్స్ ప్యాకెట్లు,30 న్యూట్రిషన పౌడర్స్, 30 జ్యూసులను అందజేసినారు. వారు గర్భం దాల్చిన సమయం నుండి శిశువు జన్మించే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కురువెల్ల రాజగోపాల్, సెక్రటరీ గంట వేణుగోపాల్, ట్రెజరర్ పుల్లూరి కృష్ణమోహన్, డాక్టర్ హరి రమాదేవి, మెడికల్ అండ్ హెల్త్ కమిటీ మెంబర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ భరత్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గోపాలరావు, తోట వెంకట నాగరాజు,తోట వైద్యనాథ్, మామిడాల రమేష్ బాబు, ఎల్లంకి రాజయ్య, చెరుకు రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చిన పోలీసులు, లయన్స్ క్లబ్

### సుమారు 30 వేల రూపాయలతో రోడ్డు మరమ్మతు



**కేసముద్రం, జూలై 26, (నినాదం న్యూస్):** కేసముద్రం పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్లపై ఏర్పడిన గుంతలను లయన్స్ క్లబ్ సభ్యుడు దాసరి అశోక్ సహకారంతో ఎస్ఐ మురళీధర్ రాజ్ గుంతలను పూడ్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని, వీటిని పూడ్చేందుకు సహకరించాలని కోరడంతో స్థానిక లయన్స్ క్లబ్ ముందుకు వచ్చినట్లు తెలిపారు. సుమారు రూ.30వేల విలువైన మొరాన్ని తరలించి రోడ్డుపైనున్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అడిగిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుకు సహకరించిన లయన్స్ క్లబ్‌కు ఎస్ఐ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లు కృష్ణమూర్తి, సుధాకర్, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. చంద్రశేఖర్, పాస్ట్ జడ్సీలు చందా గోపి, ఊకంటి యాకూబ్ రెడ్డి, యర్నం శ్రీరాములు, కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కర్ణాకర్, పరాంకుశం శ్రీహరి, కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడిగా రాగరి మల్లేష్ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 26 ( నినాదం న్యూస్)** సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాగరి మల్లేష్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికలలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రాచమల్ల సంతోష్ ,కోశాధికారిగా రాళ్లపల్లి నారాయణ ,ప్రధాన కార్యదర్శిగా ఆకుల నరేష్, గౌరవ అధ్యక్షుడిగా చిలుకూరు వెంకన్న ,జంపాల అశోక్, రాంపాక రామలింగం, చంద్రయ్య, తాళ్లపల్లి శివకృష్ణ, సభ్యులుగా ప్రభాకర్, రామలింగయ్య, వెంకన్న, సంతోష్, నారాయణ ,శివకృష్ణ, లోకేష్ తదితరులు ఎన్నికయ్యారు.

## విద్యారంగానికి అరకొరగా బడ్జెట్ కేటాయింపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 26 (నినాదం న్యూస్):** విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా విద్యారంగానికి అరకొరగా బడ్జెట్ కేటాయిం చిన తొలి ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుం దని ఆర్ వి ఎస్ పి తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్ విమర్శించారు. విద్యా రంగానికి కేవలం రాష్ట్ర బడ్జెట్లో 7.3 శాతం కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని మండిపడ్డారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళికలు లేదని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ ను పరిశీలిస్తే గత ప్రభుత్వం విడిచిన చెప్పులనే ఈ ప్రభుత్వం తొడిగినట్లుగా ఉందని అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి విద్యా రంగానికి కనీసం 30% నిధులను కేటాయించి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు.

## పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చాలా అద్భుతంగా ఉంది

**– బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శోభన్ నాయక్**



**కేసముద్రం, జులై 26 (నినాదం న్యూస్) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శోభన్ నాయక్ఓ ప్రకటన ద్వారా అన్నారు. ఈయన మాట్లాడుతూ ఇది నిజంగా పేదల బడ్జెట్, సామాన్యుని బడ్జెట్ అని, గతంలో కంటే గొప్పగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం బీహార్, అస్సాం, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు వరద ప్రభావిత రాష్ట్రాలుగా మనం చూస్తున్నాం. కాబట్టి ఈ రాష్ట్రాలను వరదల నుండి కాపాడడానికి బడ్జెట్ లో కేటాయింపు లో ప్రాధాన్యత ఇవ్వడం నిజంగా సంతోషించ దగ్గ పరిణామమని, అదేవిధంగా పది సంవత్సరాలుగా రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు అమరావతి కోసం 15 వేల కోట్లు ఇవ్వడం హర్షనీయం. ఇంకా మురుగునీరు నుండి వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా సాగునీటిని తయారు చేసుకునే కొత్త పద్ధతి ఏదైతే ఉందో అది నిజంగా ఆమోదయోగ్యం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు చాలా అద్భుతంగా పొందిగ్గా బడ్జెట్ లో కేటాయింపులు చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద కోటి మందికి ఇండ్లు ఇవ్వడం అనేది మామూలు విషయం కాదు. అన్ని గొప్ప నిర్ణయాలు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపారు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శోభన్ నాయక్.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా వంగల రవి గోపాల్



**కరీంనగర్, జులై 26(నినాదం న్యూస్):** బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా వంగల రవి గోపాల్ నీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్యా గౌడ్ నియమించారు. నా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ కి, కరీంనగర్ జిల్లా యువజన సంఘం వర్కింగ్ పెసిడెంట్ మాదాసు సంజీవ్ పటేల్ కి, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారికి కృతజ్ఞతలు ధాన్యవాదములు తెలియజేస్తున్నాను. బీసీ సమస్యల పరిష్కరించుటకు నావంతు కృషి చేస్తానని, పెండింగ్ లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు, బీసీల్లో ఉన్న అన్ని ఫెడరేషన్ల కు బడ్జెట్ కేటాయించే వరకు పొరడుతానని బిసి సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## డెంగ్యూ ఇండ్లు ను సందర్శించిన డిఎంహెచ్ఓ



**మల్లాపూర్, జులై 26 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో డెంగ్యూ వచ్చిన ఇండ్లను శుక్రవారం డిఎంహెచ్ఓ డాక్టర్ సమి యోద్దీన్, ఆకుల శ్రీనివాస్ సందర్శించారు. ఇండ్ల వద్ద నిల్వ ఉన్న లార్వాలను గుర్తించి వాటిని తొలగించారు. ఇంటి చుట్టూ ప్రక్క ఇండ్లలో పైరేత్రం స్ప్రే చేయడం నీటి గుంటలలో టీమోఫాస్ వేయడం వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వాహిని, సిహెచ్ఓ రామ్మోహన్,ఆర్ హెచ్ఎన్ ఇందిరా, ఏమ్.యల్.హెచ్.పి నిర్మల ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్రెటరీ మోబిన్, ఏఎన్ఎం రమాదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - త్రిబుల్ రైడ్ చేసిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన కేసులు నమోదు చేస్తాం - వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన పట్టణ సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట, జూలై 26 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో శుక్రవారం పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను త్రిబుల్ రైడ్ చేస్తూ పట్టుబడ్డ వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వాహనదారులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి సీఐ రవి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని టూ వీలర్ పైన త్రిబుల్ రైడ్ చేస్తే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. కొత్త చట్టాల ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించితే భారీ జరిమానాలు విధించబడడమే కాకుండా కేసులు కూడా నమోదు చేయాల్సి వస్తుందని ప్రజలు గమనించి పోలీసులతో సహకరించాలని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి వివేక్ హెడ్ కానిస్టేబుల్స్ నెల్లి మోహన్ సదయ్య కానిస్టేబుల్ హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి అరకోర నిధులు కేటాయించడం బాధాకరం

**నిరాశ పరచిన బీసీల సంక్షేమ కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ - బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, జులై 26(నినాదం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులలో బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల వివక్ష చూపిస్తున్నాయి అన్నారు.మొన్న కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని యావత్ బీసీలకు అన్యాయం జరిగింది. కేంద్ర బడ్జెట్ 48 లక్షల20వేల 512 కోట్ల బడ్జెట్లో, కేవలం బీసీలకు సంక్షేమానికి 3300 కోట్లు కేటాయించడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 56% జనాభా కలిగిన బీసీలు దేశానికి వెన్నెముకగా తమ తమ ఉత్పత్తి కులాలైన కుల వృతులను,చేతి వృత్తులు నమ్ముకొని దేశ సంపద సృష్టిస్తుంటే పాలకులు మాత్రం వారికి బడ్జెట్లో మొండి చేయి చూపడం చాలా దురదృష్టకరం. గత 77 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలు ఆ వర్గాలకు తగినంత బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల వారు అభివృద్ధిలో ఆమడ దూరంలో వెనకడుగులోనే ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా బడుగు బలహీన వర్గాలైన బీసీలకు బీసీ సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించకుండా అరకొర నిధులతోనే బీసీ సంక్షేమ బడ్జెట్ రూపొందించడం బీసీలను చిన్న చూపు చూసే ధోరణిలో కనిపిస్తుంది. బీసీల కోసం రాష్ట్ర బడ్జెట్లో 2,91 వేల 159 కోట్లలో కేవలం బీసీల సంక్షేమానికి 9200 కోట్లు ఏ మూలకు సరిపోతాయని ఈ ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం. జనాభాలో అధిక శాతం ఉన్నటువంటి బీసీలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని చేతి వృత్తుల కులవృత్తులు జీవనోపాధిగా జీవిస్తూ,ప్రభుత్వాలకి వెన్నుదన్నుగా నిలుస్తున్నటువంటి బ్యాక్వర్డ్ కులాలైన బీసీ లకు ప్రభుత్వాలు బడ్జెట్ రూపకల్పన లో ఎక్కువ నిధులు కేటాయింపు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం..ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటి స్వరూపశ్యాం, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్,యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్,బీసీ సంఘం మహిళా నాయకురాలు సరిత,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు లోనే పంచాయతీ ఎన్నికలు

**పాత రిజర్వేషన్ల ఆధారంగానే ఎన్నికలు - గామాల్లో అప్పుడే మొదలైన ఎన్నికల హడావుడి**



**జమ్మికుంట, జూలై 26 (నినాదం న్యూస్)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగస్టు నెలలో నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే సర్పంచ్ల పదవి కాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోకుండా ఉండాలంటే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డట్లు సమాచారం. ముఖ్యమంత్రి శుక్రవారం మంత్రి సీతక్క అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నిర్ణయానికి రావడంతో గ్రామాలలో ఎన్నికల హడావిడి మొదలైంది. ఇదే జరిగితే ఆగస్టులో పంచాయతీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి వివిధ పార్టీల నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని స్థానిక కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు.

## చొప్పదండి మున్సిపాలిటీ తీరుపై బిజెపి అసంతృప్తి...



**చొప్పదండి జూలై 26 (నినాదం న్యూస్)** చొప్పదండి పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా, రోడ్డు ఇరువైపులా బురదమయం అవ్వడంతో శుక్రవారం రోజన బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వరినాటు వేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపి పార్టీ పక్షాన మహా ధర్నా నిర్వహిస్తే కమిషనర్ కాంట్రాక్టర్ తో నామమాత్రంగా మోరం పోసి వదిలేశారే తప్ప సమస్యకు పరిష్కారం చూపలేదని, ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులు గుర్తించి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ లేని యెడల రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ, పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్ , మంద శ్రీరామ్, జీట్టా కుమార్,మోర్చ అద్యక్షులు అనుకరి సాయి కృష్ణ, వడ్లూరీ సుధకర్, చల్ల అనుష్,సిరిపురం గంగారాం,అనుమాండ్ల రాజశేఖర్, ఎలిగేటి వికాస్, అనుమడ్ల కొటేష్,రాజు, స్వర్గం కళ్యాణ్ , పవన్, గంగు సంపత్, దండే మహేశ్, బోడిగే శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## శివుని శక్తుల ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



**అల్వాల్, జూలై 26 (నినాదం న్యూస్)** అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్ లో శివుని శక్తుల ఆలయముస్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి శాలువలతో కార్పొరేటర్ సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, విష్ణు. శరణ్ గిరి, యాదగిరి గౌడ్ ,పోచయ్య, విజయ్, శివశక్తి ప్రశాంత్ ,శివశక్తి తేజశ్రీ , మల్లన్న, శివశక్తి రేణుక ఎల్లమ్మ ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 25వ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు



**అల్వాల్, జూలై 26 (నినాదం న్యూస్)** 25వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో పోరాడి వీర మరణం చెందిన అమర జవాన్లకు బిజెపి నాయకులు బొల్లారం లోని వై రామచంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . ఈ కార్యక్రమానికి రామ్ చందర్ సతీమణి ఎం ఆర్ దివ్య ,తో పాటు బిజెపి నాయకులు దండుగల వెంకటేష్, మల్లికార్జున యాదవ్, ఆనంద్, అజిత్ సాయి ,జస్వంత్ యాదవ్, మోయి సుజాత పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**అల్వాల్, జూలై 26 (నినాదం న్యూస్)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్లోని కౌకూర్. భరత్ నగర్, ఆర్ జి కె కాలనీలలో గత 15 సంవత్సరాల నుండి తీవ్ర నీటి ఎద్దడి ఇబ్బందిగా ఉండడంతోమన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే మల్కాజ్గిరి శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి కృషి ఫలితం కౌకూర్ భరత్ నగర్ ఆర్ జి కె కాలనీ వాటర్ లైన్ మంజూరు అయినది గత 15 సంవత్సరాలుగా ఉన్న నీటి సమస్యలను మన ఎమ్మెల్యే పట్టుదలతో సాధించారు. ఇంటింటికీ నీటి సమస్యలు తీరబోతున్నాయి పట్టు విడవని పేదల నాయకుడు మా సమస్యలు తీర్చబోతున్నందుకు మీకు కౌకూర్, భరత్ నగర్, కాలనీ వాసులు

# భర్త హింసను భరించలేక భార్య ఆత్మహత్య...



**చొప్పదండి జూలై 26 (నినాదం న్యూస్)** పోలీసులు, మృతురాలు తండ్రి తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ నగర్ చొప్పదండి గ్రామానికి చెందిన ముదిగంటి కొమురయ్య కూతురు అయిన రాచకొండ మమతను తేదీ 28-04-2019 రోజున రాచకొండ లక్ష్మణ్ తండ్రి సాయిలు చింతకుంట గ్రామంకు ఇచ్చి వివాహం చేసినారు. గత సంవత్సర కాలంగా భార్యాభర్తల మధ్య సంతానం కలగడం లేదని గొడవలు మొదలయినాయి. అప్పటినుండి లక్ష్మణ్ మమతను శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడు. ఏ పని చేయకుండా తిరుగుతూ మమతను మానసికంగా శారీరకంగా హింసించేవాడని, అతను పెట్టే బాధలు భరించలేక మమత తల్లిదండ్రులకు చెప్పుకొనగా శుక్రవారం రోజున సాయంత్రం ఐదున్నర ప్రాంతంలో మృతురాలి తల్లి అయినా పద్మ పని నుండి ఇంటికి వెళ్లేసరికి బెడ్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ ఉండగా వెంటనే పద్మ మరియు ఆమె అత్త మల్లమ్మ కలిసి మమతను క్రిందకు దించగా అప్పటికే మరణించింది. మమతని తన భర్త లక్ష్మణ్ పిల్లలు కావడంలేదని మానసికంగా శారీరకంగా హింసించడం వల్లనే చనిపోయిం దని ఫిర్యాదు చేయగా చొప్పదండి ఎస్ఐ అనూష కేసు నమోదు చేసినారు అని ప్రకటనలు తెలిపినారు. ఇటు కేసు విచారణకు ఏసిపి కాశయ్య వారిని చుట్టుపక్కల వారిని విచారించడం జరిగింది.

# ఒకరికి విక్రయం.. మరొకరికి రిజిస్ట్రేషన్

### మోసం చేశాడంటూ లబోదిబోమంటున్న బాధితుడు



**భీమదేవరపల్లి జూలై 26 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన ఏమునూరు సంపత్ ఇంటిని తనకు విక్రయించి, వేరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడని బాధితుడు అంబాల బాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అంబాల బాబు, మంగళపల్లి గ్రామానికి చెందిన ఏమునూరి సంపత్ కి 9 లక్షల అప్పుగా ఇచ్చినట్లు తెలిపాడు. సంపత్ అప్పు తీర్చలేని క్రమంలో అతని అన్న పేరు పై ఉన్న ఇంటిని తనకు విక్రయించాడు. దానికి సంబంధించి విక్రయనామ పత్రం, నోటరీ లను పెద్ద మనుషుల సమక్షంలో రాయించుకున్నట్లు తెలిపాడు. ఇప్పుడు నాకు విక్రయించిన ఇల్లును తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వేరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడని బాధితుడు వాపోయాడు. ఇల్లు దగ్గరికి రానీయకుండా నాపై ఫిర్యాదులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని చెప్పాడు. దళిత సామాజిక వర్గానికి చెంది,ఆటో నడుపుకుంటూ జీవించే తనను ఇలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. నా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉందని, తన వద్ద తొమ్మిది లక్షలు తీసుకొని మోసం చేయడమే కాకుండా, నాపై అసత్య ప్రచారాలు చేస్తు నా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉందని, తనకు న్యాయం చేయాలని మీడియాతో తన గోడు వెళ్ళబోసుకున్నాడు.

# చారిత్రాత్మకమైనది ఫణిగిరి ప్రసిద్ధ భౌద్ద క్షేత్రం

**దేశంలో అత్యుత్తమ బౌద్ధ సంపద కలిగినా.... ఆదరణలో వెనుకబాటు - బౌద్ధ క్షేత్రం కింద శ్రీశ్రీశ్రీ సీతారామాచంద్రస్వామి ఆలయం : ప్రతిఏటా తవ్వకాలు**

**తుంగతుర్తి,జులై26(నినాదం న్యూస్):**సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో ని క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దం నాటి చరిత్ర కలిగిన ప్రసిద్ధ ఫణిగిరి బౌద్ధ క్షేత్రం చారిత్రాత్మకతను సంతరించుకుంది. ఆనాడు బౌద్ధ భిక్షువులు గుట్టపై ఆవాసం ఏర్పాటు చేసుకొని నివసించేవారని పురావస్తు శాఖ అధికారులు చెబుతున్నారు. గుట్టపైన ఏర్పాటు చేసుకున్న విహార గదులు ధ్యానం కోసం ఏర్పాటు చేసిన గదులు మండపాలు వారి జీవన విధానాన్ని తెలియజేస్తున్నాయి. పాము ఆకారంలో ఉన్న గుట్టను కలిగి ఉండడం వల్ల ఈ గ్రామానికి ఫణిగిరి అని పేరు వచ్చిందని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. గతంలో బౌద్ధ క్షేత్రానికి మొదట అంత ప్రాచుర్యం లభించనప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక తవ్వకాలలో బోధి సత్వుని పూర్తి విగ్రహం బయటపడడంతో అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికి భారత దేశంలో ఎక్కడ లేని బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో బయటపడడం తో అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక్కడ లభించిన బుద్ధ జాతక కథలు శిలా సంపదను న్యూయార్క్ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచడం ఫణిగిరి బౌద్ధ క్షేత్ర ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఇటీవల కాలంలో తవ్వకాలలో ఒకేసారి 3000 పైగ వెండి నాణాలు లభించడం తో అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది అని చెబుతున్నారు. బౌద్ధ క్షేత్రంలో బౌద్ధ స్థూపం సమావేశ మందిరం చనిపోయిన బౌద్ధుల సమాధులు,

విహార గదులు,మంటపాలు,ధ్యాన మందిరాలు ఆనాడు ఉపయోగించిన గాజుల పాత్రలు తవ్వకలలో బయటపడ్డాయి. బౌద్ధ క్షేత్రం క్రిందనే పాము ఆకారంలో ఉన్న గుట్ట మధ్యలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ఉండడం ఫణిగిరి చారిత్రాత్మకు నిదర్శనమని సందర్శకులు చెబుతున్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుండి సందర్శకులు ఈ క్షేత్రాన్ని సందర్శించడం గమనార్హం. గుట్టకు ఒక ప్రక్కన చెరువు మరో ప్రక్కన పంట పొలాలతో ఆహ్లాదకర వాతావరణ తలపిస్తుందని పర్యాటకులు చెబుతున్నారు. గుట్ట పైన ఉన్న గుండం లోతును నేటికీ అంచనా వేయలేకపోతున్నారు. భౌద్ధ క్షేత్ర పరిరక్షణ కోసం చుట్టూ ప్రహరీ నిర్మించి సిబ్బందిని ఏర్పాటు చేసి పురావస్తు శాఖ అధికారులు రక్షణ కల్పిస్తున్నారు. ఇప్పటికే లభించిన బౌద్ధ సంపదను కొండ కింద తాత్కాలిక మ్యూజియం ఏర్పాటు చేసి భద్రపరిచి సందర్శన కోసం ఉంచారు.

**- అత్యంత ప్రసిద్ధి చెందిన ఆదరణకు దూరం...** అనేక మంది సందర్శకులు పురావస్తు శాఖ అధికారులు ఇక్కడి బౌద్ధ క్షేత్రంలో అత్యంత విలువైన బౌద్ధ సంపద ఉందని దీంతో బౌద్ధ క్షేత్రం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని చెబుతున్నప్పటికీ అభివృద్ధి చెందడంలో ఆదరణకు ఆమడ దూరంలో ఉందని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వ హాయంలో పలుమార్లు మంత్రులు,ఎమ్మెల్యే,కలెక్టర్ లాంటి ఉన్నత అధికారులు సందర్శించి నప్పటికీ అభివృద్ధి చెందడంలో వెనుకబడిపోయిందని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్షేత్రం అభివృద్ధి చెందితే గ్రామంలోని అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రతి ఏటా తవ్వకాలు...** గుట్టపై ఉన్న క్షేత్రంలో ఇంకా అనేక సంపద దాగి ఉందని పురావస్తు శాఖ శాస్త్రవేత్తలు వెల్లడించడంతో ప్రతి సంవత్సరం గుట్టపైన కాంట్రాక్టర్ల ద్వారా సభలు జరుపుతున్నారు. గుట్ట పైననే కాకుండా గుట్ట కింద కూడా బౌద్ధ క్షేత్రానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయని పురావస్తు శాఖ అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ప్రభుత్వంలో ఐన పణిగిరి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి నోచుకునేనో చూడాలి.